రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 100 | మంగళవారం 13 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 100 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 TUESDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

### ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని దెబ్బ కొట్టాం..

## సైన్యానికి సెల్యూట్: ప్రధాని మోదీ



దిల్లీ: ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ (%ూవీ వీశీఎఱ%) అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు.ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. 'న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్'కు పాల్పడితే సహించేది లేదని పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు.

**సైన్యం సాహసం, పరాక్రమానికి సెల్యూట్**

"గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమానికి నా సెల్యూట్. భారత రక్షణ దళాలు చూపిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందే కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్ర దాడులపై ప్రతి హృదయమూ జ్వలించింది"

**బెంబేలెత్తిన పాక్.. చర్చలకు పరుగెత్తుకొచ్చింది..**

"పౌరులు, పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచాయి. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే 'ఆపరేషన్ సిందూర్'. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణ కోసం ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు"

**పాక్ రక్షణ వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నం..**

'రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి.'

### మా పోరాటం ఉగ్రవాదులపైనే..

## పాక్ నష్టానికి బాధ్యత వారిదే: రక్షణశాఖ




న్యూఢిల్లీ : 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా మే 7న జరిపిన దాడుల్లో ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులపైనే తమ పోరు అని 'ఆపరేషన్ సిందూర్'పై నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను అధికారులు ప్రదర్శించారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు.

**పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతం: ఏకే భారతి**

"పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేశాం. పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఉగ్రవాదుల శిబిరాలే లక్ష్యంగా మనం యుద్ధం చేశాం. అత్యాధునిక క్షిపణి రక్షక వ్యవస్థలతో పాక్ క్షిపణులు, డ్రోన్‌లను తిప్పికొట్టాం. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశాం. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆకాశ్‌ను ఈ ఆపరేషన్‌లో సమర్థంగా వినియోగించాం. పాకిస్థాన్‌కు చెందిన సామాన్య పౌరులకూ ఎలాంటి నష్టం చేయలేదు. అదే సమయంలో పాకిస్థాన్ వైపు నుంచి దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. చైనా తయారు చేసిన పీఎల్-15 క్షిపణిని నేలకూల్చాం. పాకిస్థాన్‌కు చెందిన అనేక డ్రోన్లు, మిస్సైళ్లను కూల్చివేశాం. ఉగ్రవాదంపై పోరాటంలో పాక్ సైన్యం జోక్యం చేసుకుంటే తిప్పికొట్టాం. కరాచీ సమీపంలోని లక్ష్యాలపైనా దాడులు చేశాం" అని ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు.

**పటిష్ఠ నిఘాతో దాడులను తిప్పికొట్టాం.. వైస్ అడ్మిరల్ ప్రమోద్**

భారత్ వైపు గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామన్నారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని చెప్పారు. డ్రోన్లు, హైస్పీడ్ మిసైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు పేర్కొన్నారు. "వందల కి.మీ దూరంలో ఉన్న శత్రుసేనల విమానాలను దగ్గరకు రాకుండా అడ్డుకున్నాం. త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయి. మన స్వదేశీ ప్రతిస్పందన దాడి వ్యవస్థ చాలా బలమైంది. సైన్యానికి అండగా నిలిచిన 140 కోట్ల మంది ప్రజలకు ధన్యవాదాలు. ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు సైన్యం సర్వసన్నద్ధంగా ఉంది" అని వైస్ అడ్మిరల్ ప్రమోద్ స్పష్టం చేశారు. కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చిందని.. ఉగ్రవాదులు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ అన్నారు.

## హంద్రీనీవాపై బహిరంగ చర్చకు సిద్ధమా..?

### వైకాపా నేతలకు కాలవ శ్రీనివాసులు సవాల్



రాయదుర్గం: హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిలో ఏ ప్రభుత్వ పాత్ర ఎంతో నిగ్గుతేల్చడానికి బహిరంగ చర్చకు రావాలని వైకాపా నేతలకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమకు అత్యంత ప్రాధాన్యత ఉన్నఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నారని మండిపడ్డారు. "ప్రజాప్రతినిధులుగా జిల్లాలో అనేక పదవులు చేపట్టి, నీటిపారుదలపై అవగాహన ఉన్న వైకాపా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరా మిరెడ్డిలు వారి పాలనలో ఏం చేశారో చెప్పగలరా? 2014 నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు? జరిగిన అభివృద్ధి ఎంత అనే విషయంపై బహిరంగ చర్చలో వివరించడానికి మేం సిద్ధం. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమకు రావాల్సిన నీటిని పూర్తిగా ఇవ్వకుండా ప్రజలను నిలువునా ముంచేశారు. అనంతపురం జిల్లా భవిష్యత్తును సర్వనాశనం చేసిన వైకాపా నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోయారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత వైకాపా పాలనలో ఆగిన పనులు మళ్లీ వేగం అందుకున్నాయి.

**ఆ మహానుభావుడి చలవతోనే హంద్రీనీవాకు రూపకల్పన**

రాయలసీమ దత్తపుత్రుడు దివంగత ఎన్టీఆర్ ఆలోచన నుంచే హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు పుట్టుకొచ్చాయి. రాయలసీమకు శాశ్వత ప్రాతిపదికన కృష్ణ జలాలు తరలించడానికి ఆ రోజుల్లో ఆయన చేసిన కృషితోనే ఆ రెండు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి. ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు మాల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 216 కి.మీ వరకున్న కాలువ ద్వారా 3,850 క్యూసెక్కుల నీటి సరఫరాకు అనుగుణంగా కాలువ పనులు చేపట్టారు. ఇటీవల ఉరవకొండ పర్యటనలోనే సీఎం జులై 10నాటికి నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. తొలిదశలో భాగంగా చేపట్టిన పనుల ద్వారా జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగు, లక్షల మందికి తాగు నీరు అందుతుంది. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పరిధిలో దాదాపు 35వేల ఎకరాలతోపాటు బీటీపీకి కృష్ణా జలాల తరలిం పుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది"అని శ్రీనివాసులు తెలిపారు.

## నర్సుల సేవలు అనన్య సామాన్యం: పవన్ కల్యాణ్



అమరావతి: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. విశిష్ట సేవలు అందించిన 8 మంది నర్సులను ఉపముఖ్యమంత్రి సత్కరిం చారు. అనంతరం పవన్ మాట్లాడుతూ... వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని తెలిపారు.మహమ్మారి కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నర్సులు చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇక, ఇటీవల సింగపూర్‌లో తన కుమారుడు మార్క్ శంకర్ పాఠశాలలో సంభవించిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ తర్వాత ఆసుపత్రిలో చేరాడని, అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి వారి కష్టం గుర్తుకొచ్చిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వారిని కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని జనసేనాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, వాటిని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## మద్యం కుంభకోణం.. నిందితులను కఠినంగా శిక్షించాల్సిందే

### మంత్రి సత్యకుమార్ యాదవ్




విజయవాడ: మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు.

## యుద్ధం అంటే.. బాలీవుడ్ సినిమా కాదు: ఆర్మీ మాజీ చీఫ్



పుణె: భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల మధ్య శనివారం కా ల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అయితే, దీనిపై కొంత వ్యతిరేకత ఎదురవు తున్న వేళ భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు.యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదని, ఎన్నో కుటుంబాలు తమ ప్రియమైన వారిని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. దౌత్యానికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నరవణె.. కాల్పుల విరమణ ఒప్పందంపై మాట్లాడారు. "యుద్ధం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే పౌరుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. షెల్లింగ్‌ను చూడగానే చిన్న పిల్లలు సైతం రాత్రి పూట సురక్షిత ప్రాంతాలకే పరిగెత్తాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రియమైన వారిని కోల్పోతే ఆ ఆవేదన తరతరాలను వెంటాడుతుంది" అని ఆర్మీ మాజీ చీఫ్ తెలిపారు.

**పాక్ వెన్నువిరిచిన బ్రహ్మోస్.. దెబ్బకు దిగి వచ్చి కాల్పుల విరమణకు అంగీకారం**

"యుద్ధం అంత రొమాంటిక్‌గా ఉండదు. ఇదేం బాలీవుడ్ సినిమా కాదు. చాలా తీవ్రమైన అంశం. యుద్ధం అనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా ఉండాలి. అందుకే ప్రధాని మోదీ ఇది యుద్ధాల శకం కాదని చెప్పారు. తెలివితక్కువ వాళ్ల వల్ల బలవంతంగా యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా.. దాన్ని నివారించేందుకే మనం మొగ్గు చూపాలి. ఇప్పుడు చాలామంది పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్నారు. సైన్యంలో పనిచేసిన వ్యక్తిగా.. యుద్ధానికి వెళ్లేందుకు నేను సిద్ధమే. కానీ, దౌత్యాన్ని తొలి అవకాశంగా ఎంచుకుంటా. చర్చలతోనే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటా" అని నరవణే వ్యాఖ్యానించారు.

## ముగిసిన భారత్- పాకిస్థాన్ డీజీఎంవోల చర్చలు



న్యూఢిల్లీ : భారత్- పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో)ల చర్చలు ముగిశాయి.హాట్‌లైన్ ద్వారా జరిగిన ఈ చర్చల్లో భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, పాకిస్థాన్ డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ చౌదరి పాల్గొన్నారు. వాస్తవానికి మధ్యాహ్నం 12 గంటలకే చర్చలు జరగాల్సి ఉండగా.. సాయంత్రానికి వాయిదా పడ్డాయి. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపు, పీవోకే తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్, పాక్ సైన్యం కవ్వింపులు తదితర పరిణామాలతో ఇటీవల ఇరుదేశాల నడుమ ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాలు పంపిణీ



రామచంద్రపుర( రాయల్ జర్నలిజం))మే 12: ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉచిత ఉపకరణాలను పంపిణీ చేశారు. సోమవారం రామచంద్రపురం రూరల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని భవితా కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు ఆలింకో సంస్థ ద్వారా ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కే గంగవరం రామచంద్రపురం మండలాల పరిధిలో సుమారు 46 మంది పిల్లలకు ఆలింకో, సమగ్ర శిక్ష ద్వారా వీల్ చైర్లు, ఎలక్ట్రిక్ మోపెట్ లు, బ్రెయిలీ కిట్లు, వినికిడి పరికరాలు తదితరాలను మంత్రి పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అవసరమైన పరికరాలను అందజేసిన ఆ లింకో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వంలో సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి ప్రతి నెల 15 వేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అందిస్తుందన్నారు. మంచానికే పరిమితమైన వ్యక్తులకు మరొకరి సహాయం అవసరమవుతున్న నేపథ్యంలో పూర్తిగా ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్నట్లుగా భావించి రాష్ట్ర ప్రభుత్వం 15000 రూపాయలు పింఛను అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని సేవా సంస్థలు ముందుకు వచ్చి ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తుల కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, రామచంద్రపురం ఎంఈఓ వీర రాఘవరెడ్డి కే గంగవరం ఎంఈఓ నాగరాజు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. తాళ్లపొలం -ఆదివారపు పేట బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సుభాష్ తాళ్లపొలం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆదివారపుపేట వరకు కోటి రూపాయల అంచనా విలువతో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఆదివారపు పేట గ్రామంలో శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించి త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ ఈ యేసురత్నం రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి ఆదివారపు పేట సర్పంచ్ దొరబాబు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా చిత్రలేఖనం పోటీలు



కాకినాడ ( రాయల్ జర్నలిజం)మే 12: తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద్ పార్కులో గల గాంధీనగర్ శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ తరగతులు కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సీనియర్స్ మరియు జూనియర్స్ విభాగాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది.చిత్రలేఖనం పోటీలలో కాకినాడ నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు. అనంతరం సంస్కార భారతి జిల్లా కార్యదర్శి గునుపూడి సావిత్రి ప్రసాద్ పాఠశాల విద్యార్థులకు నీతి కథలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు టి.జయరాం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొనడం జరిగింది.

# కలెక్టరేట్‌లో 159 అర్జీల స్వీకరణ

**రెవెన్యూ 75 , పంచాయతీ రాజ్ 25 , పోలీస్ 14 , ఇతర శాఖలు 45: జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**



రాజమహేంద్రవరం( రాయల్ జర్నలిజం))మే 12: ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిష్కరించే క్రమంలో సమయపాలన కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లోఅధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం తో పాటు సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలను ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ... ప్రజలు కేంద్రం గా పాలన కొనసాగాలనే ఉద్దేశ్యం తో ,పాలనా ప్రక్రియలో "ప్రజలకు ప్రథమ స్థానం" కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం "స్వర్ణ ఆంధ్ర సంకల్పం" కార్యక్రమం చేపడుతోందని చెప్పారు. ఇందుకు సంబంధించి సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా...క్షేత్ర స్థాయిలో వాస్తవాలని ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి సీనియర్ అఖిల భారత సర్వీస్ అధికారులు మూడు రోజులు పర్యటనలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన ల్లో ప్రజల తో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకు ంటారని చెప్పారు.సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో 159 అర్జీలు స్వీకరించగా, రెవెన్యూ శాఖ వి 75 , పంచాయతీ రాజ్ 25 , పోలీస్ 14 , ఇతర శాఖలకు సంబంధించిన 45 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. జవాబుదారీతనం కలిగి ఉండా లని, అర్జిల పరిష్కార విషయ ంలో చొరవ చూపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 24 గంటల్లో పరిష్కారించాల్సినవి 5, 48 గంటల్లో పరిష్కరించాల్సినవి 35, 72 గంటల్లో పరిష్కారం చెయ్యాల్సినవి 16 ఉన్నాయన్నారు. రీ ఓపెన్ చేసినవి 137 ఉన్నాయని, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పరిష్కారం సాధ్యం కాని వాటి విషయంలో అర్జీదారుకు సమగ్ర అవగాహన కల్పించడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. పరిష్కారం అయ్యే వాటి విషయంలో ఖచ్చితత్వం జవాబుదారీతనం కలిగి ఉండాలనీ కోరారు.

# మాదిగ సామాజికవర్గ అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు కొండేపూడి శ్యామ్ బాబు

**ఎం.ఆర్.పి.ఎస మరియు ఎం.ఎస్.పి జాతీయ నాయకులు ముమ్మిడివరపు చినసుబ్బారావు మాదిగ**



కాకినాడ( రాయల్ జర్నలిజం)మే 12: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులుగా పనిచేసిన కొండేపూడి శ్యామ్ బాబు మాదిగ ఇటీవల పరమపదించిన నేపథ్యంలో సోమవారం ఎం.ఆర్.పి.ఎస్ మరియు ఎం.ఎస్.పి నాయకులు శ్యామ్ బాబు కుటుంబాన్ని పరామర్శించారు. ఎం.ఆర్.పి.ఎస్ మరియు ఎం.ఎస్.పి జాతీయ నాయకులు ముమ్మడివరపు చినసుబ్బారావు మాదిగ శ్యామ్ బాబు సతీమణి మరియు కుమారులు కొండేపూడి రాజాజి, రాహూల్ లను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ముమ్మడివరపు చినసుబ్బారావు మాదిగ మాట్లాడుతూ మాదిగ సామాజికవర్గ అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు కొండేపూడి శ్యామ్ బాబు మాదిగ అని, మందా కృష్ణమాదిగ సారథ్యంలో మాదిగ రిజర్వేషన్ కొరకు శ్యామ్ బాబు మాదిగ అశేషమైన కృషి చేశారని అన్నారు. శ్యామ్ బాబు వంటి నాయకుడిని కోల్పోవడం ఎం.ఆర్.పి.ఎస్ తో పాటు మాదిగ సామాజికవర్గానికి తీరని లోటు అని అన్నారు. ఈ నెల 19వ తేదీన కాకినాడ ప్రాంగణంలో కొండేపూడి శ్యామ్ బాబు సంస్మరణ సభ నిర్వహించనున్న నేపథ్యంలో ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ విచ్చేయనున్నారని, సంస్మరణ సభకు ముందు కాకినాడలో భారీ రోడ్ ర్యాలీ నిర్వహించనున్నామని, కావునా ప్రతిఒక్క మాదిగ సోదర సోదరీమణులు ఈ సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ బాబు కుమారులు డాక్టర్ కొండేపూడి రాజాజీ రాయ్, కొండేపూడి రాహుల్ రాయ్, ఎం.ఆర్.పి.ఎస్ కాకినాడ జిల్లా అధ్యక్షులు అనంతవరపు రాజు మాదిగ, ఎం.ఎస్.పి కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ, జిత్తుక బాబురావు, పలివెల నాగరాజు, జిల్లా కార్యదర్శి దేవారపు సురేష్ మాదిగ, కోనసీమ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సవరపు భైరవమూర్తి మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు వీధి చిరంజీవి మాదిగ, జిల్లా కోశాధికారి ఖండవల్లి ఏరియా మాదిగ, మాజీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ వీధి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ ఐ పోలవరం అధ్యక్షులు ఉందుర్తి విజయ కిషోర్ బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వినతులను నాణ్యతతో, అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా సకాలంలో పరిష్కరించాలి



కాకినాడ( రాయల్ జర్నలిజం)మే 12: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో , అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా పరిషత్ సీఈఓ వివి లక్ష్మణరావు , హౌసింగ్ పీడీ ఎన్ వీ వీ. సత్యనారాయణ, సి పి ఓ త్రినాద్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు..ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, మత్స్యకార భరోసా , డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 373 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅర్జీదారుల అర్జీలు పరిష్కరించే టప్పుడు జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్ మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ చేసిన శాఖ అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా నిరతికి నిలువెత్తు నిదర్శనం నర్సమ్మలు డా అడ్డాల



కాకినాడ ( రాయల్ జర్నలిజం))మే 12: రోగి చికిత్స కోసం చేరిన నాటి నుంచి కోలుకొని తిరిగి వెళ్లే వరకు వెన్నంటి ఉండి సేవలు అందించే నర్సమ్మలు సేవ నిరతికి నిలువెత్తు నిదర్శనమనికాకినాడ ఐడిఎ కార్యదర్శి ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో కాకినాడ ఐ డి ఏ, అడబాల ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ నర్సుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డా అడ్డాల మాట్లాడుతూ ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజైనా మే 12న ప్రపంచ నర్సుల దినోత్సవం గా జరుపుకుంటామని అన్నారు. ప్రపంచ ఆరోగ్య రంగంలో నర్సింగ్ వృత్తి చాలా ముఖ్యమైందని అన్నారు. రోగి స్వస్థతకు వైద్యం ఎంత కీలకమైందో నర్సుల పాత్ర కూడా అంతే కీలకమని అన్నారు. శాంతి మూర్తుల్లా కనిపించే నర్సమ్మలు రోగికి చెప్పే ధైర్యం, అందించే ప్రేమ వలన వీరు త్వరగా కోలుకుంటారని అన్నారు. మానసికంగా, భావోద్వేగంగా, కుటుంబ సభ్యుల్లా చివరి నిమిషం వరకు నర్సులు తోడుగా ఉంటారని డాక్టర్ అడ్డాల తెలిపారు . డాక్టర్ శ్రీవల్లి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో గుండెకాయ వంటి వారైన నర్సమ్మలు అందించే దయ, కరుణ, ఓదార్పు, భరోసా రోగిప్రాణాలకు ధైర్యాన్నిస్తుందని అన్నారు . తొలుతగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు నూతన వస్త్రాలు పంపిణీ జరిగింది .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, ప్రభు, జి. కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక



కాకినాడ ( రాయల్ జర్నలిజం)మే 12: స్థానిక కాకినాడ లోని రాయల్ పార్కహొటల్ లో కాకినాడ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ నూతన కార్యవర్గం లో గౌరవాధ్యక్షులు గా చంద్రు గోవింద రాజు, కె బామిరెడ్డి ,ద్వారంపూడి వీరభద్రారెడ్డి ఆద్యక్షులు గా ప్రసాద్ వర్మ, కార్యదర్శి గా ఫణి గోపాల్, కోశాధికారి గా భాస్కర రావు ,ఉపాధ్యక్షులు గా ఎమ్ మురళీధర్,పి ఎస్ గణేష్ కుమార్,సహాయ కార్యదర్శులుగా డా అడ్డాల సత్యనారాయణ, కృష్ణ మూర్తి ,జగన్నాథ్ ,సభ్యులు గా కె వి బి కృష్ణంరాజు, యు రామకృష్ణ , కె నరసింహారావు, వి శారదా దేవి ,ఎస్ రామ్ మోహనరావు, సి హెచ్ లక్ష్మణ కుమార్, కె శ్రీనివాస రావు ఎన్నికయ్యారు అనంతరం డి ఎ ఎన్ ప్రసాద్ వర్మ మాట్లాడుతూ"మన జిల్లా నుంచి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి లో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారుచేయడానికి అవసరమ్కైన మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్థామని,మా కార్యవర్గం లో ఎందరో ప్రముఖ క్రీడాకారులు మా ఆశయ సాధన కు తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు .ఈ సమావేశం లో కాకినాడ లోని షటిల్ బ్యాడ్మింటన్ కోర్టుల యాజమాన్యం, కోచ్ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సమాంతర మీడియం కొనసాగించాలి:యూటీఎఫ్ డిమాండ్




కాకినాడ,( రాయల్ జర్నలిజం)మే 12:కాకినాడలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ కాకినాడ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు వివి రమణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం అసోసియేట్ అధ్యక్షుడు ఐ ప్రసాదరావు ముఖ్యవక్త మాట్లాడుతూ నూతన ( జాతీయ) విద్యా విధానంలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో తిరోగమన విధానాలు అమలులోకి వస్తున్నాయని తెలిపారు. పాఠశాలలు రేషనలైజేషన్, ఉపాధ్యాయ పోస్టులు తరచూ రేషనలైజేషన్ జరగడానికి ప్రధాన కారణం విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ చేయడమేనని తెలిపారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో కేవలం ఇంగ్లీష్ మీడియం కొనసాగించడంతో అనేక పాఠశాలల్లో నమోదు తగ్గి, ఉపాధ్యాయ పోస్టులు, పాఠశాలలు రేషనలైజేషన్ (కుదింపు) జరుగుతోందన్నారు. రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 117 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ పేరుతో గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయడం తగదన్నారు. ప్రాథమిక పాఠశాలలో 1:20 ప్రతీ ఇరవై మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, ఉన్నత పాఠశాలల్లో 1:45 ప్రతీ నలభై ఐదు మంది విద్యార్థులకు ఒక సబ్జెక్టు టీచర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి కోరారు. ఇక త్వరలో జరగబోయే బదిలీలు ప్రమోషన్లో మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని, ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు ప్రదర్శించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ తెలిపారు. తదనంతరం కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సీతారామరాజు, గోవిందరా జులు, నాగరాజు, సీతారామయ్య, గిరిధర గోపాలరావు, రాజబాబు, శ్రీనివాస్, నాగమణి అనేక మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలి

## పీజీఆర్ఎస్ కు అందిన 92 వినతులు: జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం,( రాయల్ జర్నలిజం)ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) ద్వారా అందిన అర్జీలను చిత్తశుద్ధితో మ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 92 మంది అర్జీ దారుల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించగా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, డీఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి భాగస్వామ్యమై వినతులను అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కావున అర్జీలను చిత్తశుద్ధితో త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి, నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. విజ్ఞప్తులను ప్రతి రోజూ గమనించి పరిష్కారం చూపాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని అన్నారు. దిగువ స్థాయి అధికారులకు అర్జీలను అప్పగించి, మొక్కుబడిగా పరిష్కారం చేస్తే ఉపేక్షించబోమని పేర్కొన్నారు. అలాగే సరైన పరిష్కారం చేయకుండా, అర్జీ మరలా రీ ఓపెన్ అయ్యే పరిస్థితి తలెత్తరాదని అధికారులకు కలెక్టర్ తేల్చిచెప్పారు.

ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులలో కొన్ని ఇలా...

జియ్యమ్మవలస మండలం డంగభద్ర నుంచి దొనక లక్షుము అర్జీని అందిస్తూ, తన తండ్రికి ఇచ్చిన డీ పట్టా భూమి ఖాతా నెం. 241-64-2లోని ఆరు ఎకరాల్లో 38 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని,కావున తన భూమిని తనకు ఇప్పించాలని కోరారు.

సాలూరు మండలం, ఎం.ఎం.గాదిపల్లి వలస నుంచి చౌక్కాపు గంగులు దరఖాస్తును అందిస్తూ, తమ గ్రామంలోని సర్వే ఖాతా నెం.240లో తన పేరున సంపూర్ణ హక్కులు కలిగిన భూమిని ఇతరులు విక్రయించారని, కావున దానిపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తెలిపారు.

పాలకొండ నుంచి కొనపల వీరభద్రరావు వినతి పత్రాన్ని అందజేస్తూ, పాలకొండ నగర పంచాయతీలో పొరుగు సేవలు కింద శానిటేషన్ వర్కర్ గా పని చేస్తూ ఏసీబీ పట్టుబడి హైకోర్టులో కేసు ఉందని, కాని తుది తీర్పు రాకమునుపే, ఆ పోస్టును భర్తీ చేస్తున్నారని, కావున తీర్పు వచ్చేంతవరకు దాన్ని నిలుపుదల చేయాలని కోరారు.

గుమ్మలక్ష్మిపురం మండలం, చిన్న రావికోన నుంచి తోయక జమ్మన్న పాముల గీసాడ జంక్షన్ నుంచి చిన్న రావికోన గ్రామం వరకు తారు రోడ్డు వేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

బలిజిపేట మండలం పెద్దింపేట నుంచి ముదిలి జనార్ధన్ అర్జీని ఇస్తూ తమ గ్రామంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి సుమారు 200 మంది వేతనదారులకు జనవరి మూడవ వారం నుంచి నేటివరకు వేతనాలు చెల్లించలేదని,వాటిని మంజూరు చేయాలని కోరారు.

తోణాం పంచాయతీలోని 16 గ్రామాలకు చెందిన జీడితోట రైతులకు రింగ్ ట్రంచెస్, ఫారంపాండ్స్, డ్రాగన్ ఫ్రూట్ ఫలసాయం కోసం ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించాలని

సాలూరు మండలం మెట్టవలస నుంచి ఎం.భీమారావు, జీడి రైతులు వినతి పత్రాన్ని అందించారు.

పార్వతీపురం మండలం డి.ములగ నుంచి చౌదరి రాణి వినతి పత్రాన్ని అందజేస్తూ, తాము పెయింటింగ్ చేసుకొని జీవనం సాగిస్తున్నామని తమకు ఆధార్, రేషన్ కార్డులు లేనందున వాటిని మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు పెండింగ్ ఉండరాదు

- జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి
- ప్రజా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 61 వినతులు



శ్రీకాకుళం( రాయల్ జర్నలిజం)

ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా పిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని, ఆయా పిర్యాదులు పెండింగ్ ఉంచరాదు అని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ 61 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,నిర్లక్ష్యం వహించకుండ త్వరితగతిన పరిష్కారం చూపాలని, ఏటువంటి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో నడవలేని వృద్ధులు, వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ వెళ్లి వారి సమస్యలు తీసుకొని సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపిస్తాను అని భరోసా కల్పించారు.పిర్యాదులు వివరాలు మొత్తం 61 ఫిర్యాదులు స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, మోసపూరితమైన పిర్యాదులు,ఆస్తి తగాదాలు, పౌర సంబంధమైన ఇతరత్రా అంశాలపై జిల్లా ఎస్పి స్వీకరించారు.



# నాటుసారా తయారీని విడిచిపెట్టిన వారిజీవితాల్లో నవోదయం..

## ప్రత్యమ్నాయ ఉపాధికల్పనకు చర్యలు..

## వారంరోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు( రాయల్ జర్నలిజం)

నాటుసారా తయారీ, అమ్మకాలు సంపూర్ణంగా స్వస్తిపలికిన వారికి ప్రత్యమ్నాయ ఉపాధి కల్పించే చర్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నాటుసారా తయారీని విడిచిపెట్టినవారికి ఉపాధి కార్యక్రమాలు నిర్వహణపై ఎక్సైజ్, వివిధ సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గుర్తించిన అర్హులైన వారికి ప్రత్యమ్నాయంగా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా డిఆర్డిఏ, వ్యవసాయ, ఉద్యానశాఖ, పశు సంవర్ధకశాఖ, సెట్ వెల్, స్కిల్ డెవలప్ మెంట్, జిల్లా పరిశ్రమల శాఖ, బి.సి. కార్పోరేషన్, తదితర శాఖల అధికారులు ఎక్సైజ్ అధికారులతో చర్చించి వారంలోగా తుది జాబితా తయారుచేసి నాట ుసారా తయారీకి స్వస్తిపలికిన కుటుంబాలకు జీవనోపాధి మార్గం చూపించాలని ఆదేశి ంచారు. ఆకుటుంబాల అందరిని సమావేశ పరిచి వారు ఏ ఉపాధిమార్గం ఎంచుకు న్నారో జాబితా రూపొందిం చాలన్నారు. ఆయా పథకాలకు సంబ ంధించి వారికి రుణాలు ఇప్పించేందుకు ఎల్డిఎమ్ తదుపరి చర్యలు తీసుకోవా లన్నారు. నాటుసారా తయారీదారులలో ప్రత్యమ్నాయ జీవనోపాధి కల్పించి మార్పు తీసుకురా వాలని నవోదయం-2.0 భాగంగా ప్రభుత్వం నిర్ణయి ంచిందని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, లైజన్ ఆఫీసర్ షేక్ రమేష్, పలువురు ఎక్సైజ్ సిఐలు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ డి. నీలాద్రి, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.





# శక్తి యాప్ తోనే మహిళలకు రక్షణ

## శక్తి యాప్ కోసం విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న జిల్లా పోలీసులు




శ్రీకాకుళం,( రాయల్ జర్నలిజం)

శక్తి యాప్ తోనే మహిళలు, విద్యార్థులకు భద్రత,రక్షణ లభిస్తుందు అని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు ఫోన్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీమ్ సభ్యులు శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత ఆవశ్యకత గురించి పాఠశాల, కలశాల,పబ్లిక్




ప్రదేశాలలో మహిళలకు,విద్యార్థులకువిస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ గారు ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వ్యాప్తంగా పలు పోలీసు స్టేషన్ పరిధిలోని శక్తి బృందాల సిబ్బంది కలశాలలు, రైల్వేస్టేషన్లో,బస్టాండ్, ఇతర పబ్లిక్ ప్రదేశాలు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు,విద్యార్థులకు శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత ప్రయోజనాలు ఉపయోగాలు గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ప్రతి ఒక్క మహిళ మీ యొక్క ఫోన్లో శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకొని ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీస్ వారు తక్షణ సహాయం పొందాలని సూచించారు. డయల్ 112, %ూూ% బటన్ ఆపద సమయంలో ఉపయోగించుకోవాచ్చు ఆని, శక్తి యాప్ ద్వార లభిస్తున్న సేవలు,పోలీసు వారిని సంప్రదించ వలసిన వివరాలు ఉంటాయని క్షుణ్ణంగా తెలిపారు.

# జిల్లాలో పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం



శ్రీకాకుళం,( రాయల్ జర్నలిజం): జిల్లాలో పర్యాటకాభివృద్ధి చర్యలు తీసుకోవాలని పర్యాటక అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. పర్యాటక శాఖ పై సోమవారం ఆయన జూంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రణస్థలం మండలంలోను, కళింగపట్నం, బారువా, బావనపాడు, తదితర బీచ్ ల అభివృద్ధికి సవివరణ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కవిటి బీచ్ ను పర్యాటకులకు అనుగుణంగా ఉన్న స్థలాన్ని గుర్తించాలని అటవీకి శాఖ, పర్యాటక శాఖలకు సూచించారు. రూరల్ టూరిజం కింద ఫారెస్టు ఏరియాలో ఎకోఫ్రెండ్లీ ప్రాజెక్టు పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉన్న వరకు సవివరణ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ఆదేశించారు. కళింగపట్నం బీచ్ ను స్వదేశీ దర్శనం ద్వారా అభివృద్ధి చేయాలని పర్యాటకశాఖ అధికారులు కోరారు. బీచ్ ల అభివృద్ధికి ముందుకు వచ్చే ఎక్స్ ప్రెసన్స్ ఆఫ్ ఇంట్రస్ట్ ఉన్న వారిని రేపే పిలవాలని ఆదేశించారు. బారువా బీచ్ లో ప్రస్తుతం వాటర్ స్పోర్ట్స్ ఏమేమి జరుగుతోందని కలెక్టర్ అడుగగా ప్రస్తుతం బారువాలో ప్రస్తుతం సీ కయాకింగ్, ఎటివి వెహికిల్ జరుగుతోందని పర్యాటక అధికారి నారాయణరావు వివరించారు. బారువా బీచ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించగా బారువా బీచ్ అభివృద్ధికి బలరాం నాయుడు ముందుకు వస్తారని పర్యాటక అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఫారెస్టు అధికారి వెంకటేష్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ జగదీష్, పర్యాటక అధికారి నారాయణరావు, ఎపి టూరిజం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "ఇది పాకిస్తాన్ బ్రాండ్ కాదు.. మాకు అండగా నిలవండి".. కరాచీ బేకరీ యజమానుల ఆవేదన

హైదరాబాద్: భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల నడుమ రంగారెడ్డి జిల్లాలో కరాచీ బేకరీపై దాడి జరిగింది. బజరంగ్‌దళ్ కార్యకర్తలు బేకరీ ఫర్నీచర్ ధ్వంసం చేసి, పేరు మార్చాలని హెచ్చరించారు. ఈ దాడి రెండు తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. కరాచీ బేకరీ యజమానులు తమకు మద్దతు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మంత్రి సీతక్క దాడిని ఖండించారు. ఈ దాడిని హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, కరాచీ బేకరీలు ఈ దేశానికి చెందినవేనని ఆమె స్పష్టం చేశారు.భారత్ , పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా.. భజరంగ్‌దళ్ నాయకులు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ పట్టణంలో కరాచీ బేకరీపై దాడి చేశారు. బేకరీ పేరు బోర్డు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, పాకిస్తాన్ పేరుతో వ్యాపారం చేస్తే దాడులు తప్పవని హెచ్చరించారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా కరాచీ బేకరీకి మంచి పేరుంది. నాణ్యమైన.. రుచికరమైన కేకులు, కుకీలు.. ఇతర చిరుతిళ్లకు ఇది ప్రసిద్ధి చెందింది. అయితే.. జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో ఉగ్రదాడుల తర్వాత పరిస్థితి మారిపోయింది. భారత్ , పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో.. భజరంగ్‌దళ్ నాయకులు రెండు తెలుగు రాష్ట్రాల్లోని కరాచీ బేకరీ శాఖలపై దాడులు చేస్తున్నారు. బేకరీ పేర్లను మార్చుకుని వ్యాపారం చేసుకోవాలని సూచిస్తున్నారు.ఈ దాడులపై కరాచీ బేకరీ యజమాని వారసులు ఇటీవల మీడియాతో మాట్లాడారు. ఈ కష్ట సమయంలో తమకు అండగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ, కమిషనర్‌లను కోరారు. తాము హైదరాబాద్‌కు చెందిన వారమని.. ఇది పాకిస్తాన్ బ్రాండ్ కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన భారతీయ బ్రాండ్ కాబట్టి.. సాధారణ ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని యజమానులు కోరారు.భజరంగ్‌దళ్ నాయకులు దాడి చేసిన ఘటనను మంత్రి సీతక్క తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, కరాచీ బేకరీలు ఈ దేశానికి చెందినవేనని ఆమె స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో కరాచీ బేకరీలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆమె గుర్తు చేశారు.మంత్రి సీతక్క, బీజేపీ ప్రజల మధ్య విభజన సృష్టించే ఇలాంటి చర్యలను మానుకోవాలని సూచించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, ఈ సమయంలో కొందరు వ్యక్తులు కరాచీ బేకరీలపై దాడులు చేయడం దురదృష్టకరమని ఆమె అన్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు ఉన్నందున పాకిస్తాన్‌కు సంబ ంధించిన వ్యాపారాలు ఇక్కడ ఉండకూడదని కొందరు వాదిస్తుండగా.. మంత్రి సీతక్క ఈ వాదనను ఖండించారు.ఈ దాడి పట్ల ప్రజలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది పౌరులు ఇలాంటి దాడులను ఖండిస్తూ, కరాచీ బేకరీ దశాబ్దాలుగా తమ ప్రాంతంలో ఉందని.. స్థానిక వ్యాపారంగా కొనసాగుతోందని వాదిస్తున్నారు.

## పాకిస్తాన్‌ను సపోర్ట్ చేస్తూ ఇన్‌స్టా పోస్ట్.. యువకుడి తిక్క కుదిర్చిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్: భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఓ యవకుడు సోషల్ మీడియా వేదికగా పాక్‌కు మద్దతు తెలుపుతూ పోస్టు పెట్టాడు. హైదరాబాద్ శివారు పాలమాకుల గ్రామానికి చెందిన సయ్యద్ ఇక్రముద్దీన్(25) అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టగా.. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఇష్యూని సీరియస్‌గా తీసుకున్నారు. పోస్టు పెట్టిన యువకుడిపై కేసు బుక్ చేశారు.దేశ వ్యతిరేక పోస్టులు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని.. సోషల్ మీడియాలో బాధ్యతగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడగా.. భారత సైన్యం ధీటుగా ఎదుర్కొంటోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని పౌరులందరూ బాధ్యతగా మెలగాల్సిన అవసరం ఉంది. శత్రుమూకలతో పోరాడుతున్న మన సైనికులకు అండగా నిలవాలి. కానీ కొందరు దేశద్రోహులు.. ఇక్కడి గాలి పీల్చుతూ, ఈ గడ్డ మీద బతుకుతూ.. శత్రుదేశానికి వత్తాసు పలుకుతున్నారు. పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతూ.. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. రెండ్రోజుల క్రితం ఓ డిగ్రీ విద్యార్థిని పాకిస్తాన్‌కు మద్దతుగా పోస్టు పెట్టగా.. పోలీసులు కేసు నమోదు చేశారు.తాజాగా.. మరో యువకుడు పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతూ.. ఇండియానూ వ్యతిరేకిస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. హైదరాబాద్ శివారు పాలమాకుల గ్రామానికి చెందిన 25 ఏళ్ల సయ్యద్ ఇక్రముద్దీన్ అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతూ పోస్టు చేశాడు. భారతదేశానికి వ్యతిరేకంగా పిచ్చి రాతలు రాసుకొచ్చాడు. ఈ చర్య పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్రముద్దీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు యువకుడి తిక్క కుదిర్చారు. దేశానికి వ్యతిరేకంగా పోస్టు పెట్టిన సయ్యద్ ఇక్రముద్దీన్‌పై కేసు నమోదు చేశారు.ఇండియా- పాకిస్తాన్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న సమయంలో.. ఇలాంటి దేశ వ్యతిరేక పోస్టులు పెట్టటం ద్వారా ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తున్నారు. సోషల్ మీడియాలో ఇలాంటి రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. సైబర్ క్రైమ్ పోలీసులు సోషల్ మీడియా పోస్టులను నిశితంగా పరిశీలిస్తున్నారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చేసినా.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలని.. చట్టవిరుద్ధమైన పోస్టులు పెట్టడం నేరమని పోలీసులు సూచిస్తున్నారు.కాగా, ప్రస్తుతం సరిహద్దులో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా మారింది. కాల్పులు విరమించినప్పటికీ ఇరు దేశాల సైన్యాలు అప్రమత్తంగా ఉన్నాయి. నేడు మధ్యాహ్నం రెండు దేశాల ప్రతినిధులు చర్చలు జరపనున్నారు. ఈ నేపథ్యంలో శాంతి నెలకొంటుందా? లేదా ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతాయా? అనేది వేచి

## తెలంగాణలో కొత్త నేషనల్ హైవేలు.. పల్లెలకు మహర్దశ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన



హైదరాబాద్: తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో 2,722 కి.మీ కొత్త జాతీయ రహదారులు నిర్మించినట్లు చెప్పారు. మరో 2,526 కి.మీ రాష్ట్ర రహదారులు జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ అవుతున్నాయన్నారు. భారతమాల పరియోజన కింద 1,719 కి.మీ నేషనల్ హైవేల కోసం రూ.38,297 కోట్లు కేటాయించినట్లు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.తెలంగాణలో కొత్త జాతీయ రహదారుల నిర్మాణం, రహదారుల విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. రాబోయే 3-4 సంవత్సరాలలో తెలంగాణలో దాదాపు రూ.2 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల రాష్ట్ర పర్యటనలో ప్రకటించారు. ఇప్పటికే దాదాపు రూ.1.25 లక్షల కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని.. మరో రూ. 2 లక్షల కోట్ల పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 340 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ భారీ ప్రాజెక్టు ప్రాంతీయ అనుసంధానతను మెరుగుపరుస్తుందని వెల్లడించారు. దీని ఉత్తర భాగానికి పర్యావరణ అనుమతులు లభించాయని.. భూసేకరణ కూడా వేగంగా జరుగుతోందన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్ నగరంలోని ట్రాఫిక్ గణనీయంగా తగ్గుతుందని.. చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడుతుందని వెల్లడించారు.తాజాగా.. తెలంగాణలో రహదారుల నిర్మాణంపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఫలితంగా, రాష్ట్రంలో 2,722 కిలోమీటర్ల మేర కొత్త జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. అంతేకాకుండా, రాష్ట్రంలోని 2,526 కిలోమీటర్ల రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ చర్యలు రాష్ట్రంలో రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయన్నారు. భారతమాల పరియోజన ప్రాజెక్టు మొదటి దశ కింద తెలంగాణ రాష్ట్రంలో 1,719 కిలోమీటర్ల జాతీయ రహదారులను కొత్తగా అభివృద్ధి చేసేందుకు రూ.38,297 కోట్ల భారీ బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు.ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి, ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడిందని చెప్పారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో ఆర్థిక ప్రగతిని, ఉపాధి అవకాశాలను, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను పెంచేందుకు దోహదం చేస్తాయన్నారు. కొత్త రహదారుల కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. దీంతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయన్నారు. పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు అరుదైన గౌరవం.. విద్యార్థులకు ఉపయోగపడేలా..

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు నగర రవాణా వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, లక్షలాది మంది ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తోంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం కూడా ఈ ప్రాజెక్టు విజయాన్ని ఒక అధ్యయన పత్రంగా ప్రచురించింది. ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ పనులు కూడా మొదలు పెట్టారు. ఇది కూడా అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలతో పాటు.. కాలుష్యం కూడా చాలా వరకు తగ్గే అవకాశం ఉంటుంది.హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు, నగర ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టులలో ఒకటిగా గుర్తింపు పొందింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం కూడా ఈ ప్రాజెక్టు విజయాన్ని ఒక అధ్యయన పత్రంగా ప్రచురించింది. ఈ ప్రాజెక్టు ప్రారంభమైనప్పటి నుండి అనేక సవాళ్లను ఎదుర్కొంది. మేటాస్ సంస్థ పతనం, భూసేకరణ సమస్యలు, రాజకీయ ఒడిదుడుకులు వంటి అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ, హైదరాబాద్ మెట్రో రైలు తన లక్ష్యాన్ని చేరుకుంది. ఈ ప్రాజెక్టు నగర రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చింది. లక్షలాది మంది ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తోంది.హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు అంతర్జాతీయంగా లభిస్తున్న గుర్తింపు పట్ల మెట్రో యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. ఇటీవల %×ూదీ%, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, తాజాగా హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఈ ప్రాజెక్టుపై అధ్యయన పత్రాలు ప్రచురించడం పట్ల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మేనేజ్‌మెంట్ విద్యా సంస్థలు హైదరాబాద్ మెట్రో రైలు విజయగాథను తమ విద్యార్థుల అధ్యయనానికి పరిశోధనా పత్రాలుగా ప్రచురించాయని మెట్రో యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా మెట్రో యాజమాన్యం మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు అనేక సవాళ్లను ఎదుర్కొని విజయవంతంగా నడుస్తోందని.. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టును ప్రపంచంలోని ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.హైదరాబాద్ మెట్రో రైలు మూడు రంగుల మార్గాలతో 69.2 కిలోమీటర్ల పొడవైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. మియాపూర్ నుండి ఎల్బీ నగర్ వరకు.. నాగోల్ నుండి రాయదుర్గం వరకు.. రాయదుర్గం నుండి నాగోల్ వరకు.. ఈ మూడు మార్గాలు నగరంలోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ, ప్రయాణికులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులు ఈ మెట్రో రైలును ఉపయోగిస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైలులో అనేక ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. వాటిలో.. ఆటోమేటిక్ టికెటింగ్ వ్యవస్థ, ప్రయాణికుల సమాచారం కోసం డిజిటల్ డిస్ప్లేలు, సిసిటివి నిఘా, ఎయిర్ కండిషన్డ్ కోచ్‌లు. ఈ ప్రాజెక్టు నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో కూడా సహాయపడింది. ప్రజలు మెట్రో రైలును ఉపయోగించడం వల్ల రోడ్లపై వాహనాల సంఖ్య తగ్గింది, తద్వారా కాలుష్యం కూడా తగ్గింది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు భవిష్యత్తులో మరిన్ని మార్గాలను విస్తరించాలని యోచిస్తోంది.. తద్వారా నగరం అంతటా మెట్రో సేవలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.మెట్రో ట్రైన్లకు ఉన్న ఆదరణ దృష్ట్యా.. సెకండ్ ఫేజ్‌లో మరికొన్ని కారిడార్లు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశలో ప్రధానంగా ఐదు కారిడార్లు ఉంటాయి. వీటికి తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. సెకండ్ ఫేజ్‌లో గ్రీన్ లైన్ పొడిగింపు ఎంజీబీఎస్ నుండి చంద్రాయణగుట్ట వరకు పాతబస్తీ, ఫలక్‌నుమా మీదుగా నిర్మించనున్నారు. ఈ మార్గంలో దారుల్‌షిఫా జంక్షన్, షాలిబండ జంక్షన్, ఫలక్‌నుమాతో సహా 6 స్టేషన్లు ఉంటాయి. 7.5 కిలోమీటర్ల మేర నిర్మించే ఈ మార్గంలో దాదాపు 1100 ఆస్తులను గుర్తించారు. వీటిలో నివాస మరియు వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. రెండో దశలో మొత్తం 76.4 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లు విస్తరించనున్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు రూ. 24,269 కోట్లుగా అంచనా.

## స్నానం చేసి వచ్చి దుస్తుల కోసం ఆ బ్యాగులో చేయి పెట్టాడు..



అమరావతి : పాములు చాలా ప్రమాదకారం. అవి ఇప్పుడు వేసవి తాపానికి జనావాసాల్లోకి వచ్చి.. ఇళ్లలో నక్కుతున్నాయి. ఆదమరిచి అలక్ష్యంగా ఉంటే కాటు పడే అవకాశం ఉంటుంది. ఈ వ్యక్తిని అలానే ఓ పాము బలి తీసుకుంది. తన దుస్తులను ఆ వ్యక్తి ఇంట్లోని ఓ బ్యాగులో ఉంచాడు. స్నానం చేసి వచ్చి దుస్తుల కోసం ఆ సంచిలో చేయి పెట్టాడు. అంతే అందులో ఉన్న తాచుపాము అతడిని కాటు వేసింది. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండానే.. మార్గమధ్యంలో చనిపోయాడు. అప్పటివరకు చలాకీగా ఉన్న వ్యక్తి పాము కాటుతో నిమిషాల వ్యవధిలోనే మృతి చెందడంతో.. కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. చిత్తూరు జిల్లాలో ఈ విషాద ఘటన జరిగింది.పాలసముద్రం గ్రామంలో 49 ఏళ్ల దేవానందం కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఇంట్లో తన దుస్తులను ఓ బ్యాగులో పెట్టాడు. స్నానం చేశాక దుస్తుల కోసం సంచిలో చేయి పెట్టడంతో అందులో దాగిఉన్న తాచుపాము కాటేసింది. వెంటనే దేవానందం ఈ విషయాన్ని ఇరుగుపొరుగు వారికి చెప్పడంతో అతడిని హుటాహుటిన గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో డ్యూటీలో ఉన్న ఏఎన్ఎంలు దేవానందంకు టీటీ ఇంజెక్షన్ చేశారు. బాధితుడిని మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలోనే మృతి చెందాడు. ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేరని.. పాముకాటు విరుగుడుకు ఇంజెక్షన్ వేయకుండా.. టీటీ వేయడంతోనే దేవానందం మరణించాడని ఆరోపిస్తూ స్థానిక ఆసుపత్రి ఎదుట మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. అయితే డాక్టర్లు లేకుండా తాము పాముకాటు ఇంజెక్షన్ వేయరాదని ఏఎన్ఎంలు చెబుతున్నారు. ఏది ఏమైతేనేం.. పాము మరో ప్రాణాన్ని బలి తీసుకుంది. దేశంలో ఏటా 50,000ల మంది పాము కాటుకు బలవుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి.

## పుంజుకోని రియల్ వ్యాపారం.. తగ్గిన రిజిస్ట్రేషన్లు.. కారణం ఇదేనా..!

అమరావతి :తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించడంతో వ్యవసాయేతర భూముల అమ్మకాలు తగ్గాయి. పెట్టుబడిపై లాభంపై ఉన్న సందిగ్ధత, రింగ్ రోడ్డు విషయంలో స్పష్టత లేకపోవడం వంటి కారణాల వల్ల కొనుగోలుదారులు ఆసక్తి చూపడం లేదు. ప్లాట్ల అమ్మకాల ద్వారా రెండింతలు, మూడింతలు లాభం వస్తుందని ఆశించిన వారికి ఇప్పుడు నిరాశ ఎదురవుతోంది. రిజిస్ట్రేషన్లు తగ్గడంతో ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గిపోయింది. అయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.ఉమ్మడి మెదక్ జిల్లాలో వ్యవసాయేతర భూముల క్రయ విక్రయాలు బాగా తగ్గినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా రిజిస్ట్రార్ సుబ్బలక్ష్మి పేర్కొన్నారు. దీని కారణంగానే రియల్ ఎస్టేట్ వ్యాపారం కాస్త తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. గతంలో ప్లాట్ల ధరలు భారీగా పెరిగినప్పటికీ.. ప్రస్తుతం ఆ స్థాయిలో పెరుగుదల కనిపించడం లేదు. పట్టణాల సమీపంలోని గ్రామాల్లో ప్రధాన రహదారికి దగ్గరగా ఉన్న పొలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లుగా మార్చేవారు. ప్లాట్ల అమ్మకాల ద్వారా రెండింతలు, మూడింతలు లాభం వస్తుందని ఆశించిన వారికి ఇప్పుడు నిరాశ ఎదురవుతోంది. రిజిస్ట్రేషన్లు తగ్గడంతో ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గిపోయింది.ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి,



సిద్దిపేట జిల్లాల్లో ఆరు చొప్పున, మెదక్‌లో నాలుగు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వికారాబాద్‌లో కూడా నాలుగు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌కు సంబంధించిన రిజిస్ట్రార్ కార్యాలయం సంగారెడ్డిలో ఉంది. పటాన్‌చెరు, తూప్రాన్, సిద్దిపేట, సంగారెడ్డి, నర్సాపూర్, జహీరాబాద్, తాండూరు, కొడంగల్ మొదలైన ప్రాంతాల్లో గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగింది. ఆయా ప్రాంతాల్లో రోజుకు 10 నుంచి 20 వరకు రిజిస్ట్రేషన్లు జరిగేవి. అయితే ఇప్పుడు ఈ సంఖ్య గణనీయంగా తగ్గింది.వ్యవసాయేతర భూముల అమ్మకాలు తగ్గడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రాంతీయ రింగ్ రోడ్డుకు సంబంధించిన ఒకవైపు స్పష్టత వచ్చినా.. మరోవైపుపై కేంద్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఏ సర్వే నంబర్ల నుండి రింగ్ రోడ్డు వెళ్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించడానికి ఒక కారణం. అలాగే, వ్యాపారులు కూడా పెట్టుబడి పెట్టడానికి వెనకాడుతున్నారు.వ్యవసాయేతర భూములపై పెట్టుబడి పెడితే లాభం కాస్త తగ్గినా నష్టం ఉండదనే నమ్మకంతో ఇప్పటికీ చాలా మంది ఆసక్తి చూపుతున్నప్పటికీ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మాత్రం పెట్టుబడి పెట్టడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుం డా పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాల యాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సుబ్బలక్ష్మి తెలిపారు.

# టెన్షన్ వద్దు.. 10 శాటిలైట్లు 24 బై 7 దేశాన్ని పహారా కాస్తున్నాయి: ఇస్రో

అమరావతి : పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దులు తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ అన్నారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ.. భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి ఆయన వివరించారు."మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలి. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలి. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలి" అని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు, డ్రోన్ టెక్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా "పొరుగువారు" ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు



అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటున్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు.కాగా.. భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇస్రో ఉపగ్రహ నిఘా మరింత కీలకంగా మారుతోంది. సరిహద్దు ఘర్షణల ముప్పు, రియల్-టైమ్ ఇంటెలిజెన్స్ అవసరం దృష్ట్యా, అంతరిక్ష ఆధారిత పర్యవేక్షణ భారతదేశానికి వ్యూహాత్మక ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ ఉపగ్రహాలు అందించే నిరంతర నిఘా, సరిహద్దుల వెంబడి, సముద్రంలో ఏవైనా శత్రు కార్యకలాపాల పట్ల సాయుధ దళాలు అప్రమత్తంగా ఉండటానికి సహాయపడుతుంది. భౌగోళిక రాజకీయ సవాళ్లు కొనసాగుతున్నందున, ఉపగ్రహం, డ్రోన్ సాంకేతికతలో భారతదేశం పెట్టుబడి పెట్టడం దేశ రక్షణను బలోపేతం చేయడమే కాకుండా, ప్రత్యర్థులకు సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం గురించి స్పష్టమైన సందేశాన్ని కూడా పంపుతుంది.

## ఘనంగా కొనసాగుతున్న గంగమ్మ జాతర..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండగగా నిర్వహించే గంగ జాతరతో తిరుపతిలో సరికొత్త కోలాహలం నెలకొంది. జాతరలో డప్పుల దరువులతో హోరెత్తిస్తున్నారు భక్తులు. వారం రోజుల పాటు జరిగే ఈ జాతరకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి గ్రామ దేవత తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో భక్తుల సందడి కొనసాగుతోంది. ప్రతి ఏడాది మే నెలలో జరిగే ఈ జాతర కోసం టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. జాతరకు చాటింపు వేసి పొలిమేర్లను అష్టదిగ్బంధనం చేయడంతో తిరుపతి మొత్తం జాతర సంబరం ప్రతి ఇంటా కనిపిస్తోంది. తిరుమల వెంకటేశ్వర స్వామికి సోదరిగా భావించబడే గంగమ్మ దేవిని తాతయ్యగుంటలో గంగమ్మ దేవాలయంలో పూజిస్తారు. గంగ జాతరలో వేషాలదో ప్రత్యేకత. భక్తులు చిత్ర విచిత్ర వేషాలతో అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడి ఆనవాయితీ. అంతే కాదు బూతులు తిడుతూ అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఇక్కడి ప్రత్యేకత. ఇలా జాతరలో పౌరాణిక చారిత్రక వేషాలతో పాటు సాంఘిక వేషాలు వేసి అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారు భక్తులు.గంగమ్మను శ్రీవారి సోదరిగా భావించే టీటీడీ ప్రతియేటా అమ్మవారికి సారెను సమర్పిస్తుంది. ఈ సారి టీటీడీ తరపున చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె శ్యామల రావు అమ్మవారికి సారెను సమర్పించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి సైతం అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించారు. ఏటా అమ్మవారికి టిటిడి సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. జాతరలో ఈ నెల 13న అర్ధరాత్రి కీలక ఘట్టంగా గంగమ్మ విశ్వరూప దర్శన మిస్తారు. వేలాది మంది భక్తుల మధ్య అమ్మవారి మట్టి ప్రతిమకు పూజలు నిర్వహించనున్న కైకాల వంశస్థులు పేరంటాల వేషంలో చెంప నరకడం ద్వారా జాతర ముగుస్తుంది.

## పురాతన ఆనవాళ్లకు పుట్టినిల్లు.. ఆ గ్రామాన్ని కాపాడాలంటున్న స్థానికులు!

హైదరాబాద్: కరీంనగర్ జిల్లా కేంద్రానికి 9కిలో మీటర్ల దూరంలో ఈ నగునూర్ అనే గ్రామం ఉంటుంది. ఈ గ్రామంలో 400 పైగా ఆలయాలో ఉండటంతో గతంలో దీన్ని నన్నూరు గ్రామంగా పిలిచేవారు. తరువాత వాడుక భాషలో నగునూర్ గా పిలువబడుతుంది. నాటి కాకతీయులు ఈ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని పాలించారు. ఈ గ్రామం చుట్టు రెండు ఎత్తైన కొండలు ఉండడంతో శత్రువుల రాకను పసిగట్టేవారు. కాకతీయులు పరమ శివభక్తులు కావడంతో శివుడి ఆలయాలతో పాటు నంది గ్రహాలను ఇక్కడ ప్రతిష్టాంచారు. నగునూర్లో ఇప్పటికీ కాకతీయుల నాటి ప్రతి ఆనవాళ్లు కనబడుతాయి. ఈ గ్రామంలో ఇంటి నిర్మాణం కోసం తవ్వకాలు చేస్తే ఎదో ఒక్క పురాతన ఆనవాలు బయటపడుతాయి. ఇటీవల ఇంటి నిర్మాణం కోసం తవ్వకాల చేయగా పురాతనమైన నంది విగ్రహం బయటపడింది.అయితే ఇది కాకతీయులు పాలించిన ప్రాంతం కావడంతో ఆ నంది విగ్రహం కింద నిధులు ఏవైనా ఉంటాయేమోనని గ్రహించిన కొందరు దాన్ని తవ్వి తీసేందుకు ప్రయత్నించారు. కానీ వారు ఎంత ప్రయత్నించినా ఆ విగ్రహాన్ని బయటకు తీయలేకపోయారు. దీంతో ఇలా కాదని ఆ విగ్రహాన్ని పగులగొ ట్టారు. ఇలా ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో వీరు తవ్వకాలు చేపట్టారు. దీంతో కొం దరు స్థానిక ప్రజలు అధికారులకు సమా చారం ఇచ్చారు. కొందరు గుప్త నిధుల ముఠా తవ్వకాలు చేపడుతూ పురాతన ఆనవాళ్లను ధ్వంసం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు పట్టించుకో వట్లేదని స్థానికులు చెబుతు న్నారు.ఈ ప్రాచీన గ్రామం గురించి ప్రభుత్వం పట్టించుకుంటే దీన్ని ఒక పర్యాటక ప్రాంతంగా తయారు చేయవచ్చని స్థానికులు చెబుతున్నారు. ఈ గ్రామం కరీంనగర్‌కు సమీపంలో ఉండటంతో పర్యాటకులు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించాలని స్థానికులు ప్రభుత్వాన్ని



కోరుతున్నారు. ఈ గ్రామాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక గ్రామంగా మార్చి పురాతన జ్ఞాపకాలను కాలగర్భంలో కలిసిపోకుండా చూడాలంటున్నారు. మన పూర్వీకుల నాటి చరిత్రను భావి తరాలకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## భారత పైలట్లు అందరూ సేఫ్.. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్,




పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రమూకలను అంతం చేసేందుకు ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. అయితే గత నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య యుద్ధం జరిగింది. పీఓకే లో 5, పాకిస్థాన్ లో 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేశాయి భద్రతా దళాలు. ఈ దాడిలో 100 మంది వరకు ఉగ్రవాదులు హతం అయినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు దాడు లకు సంబంధించిన పూర్తి వివరాలను భారత త్రివిధ దళాధిపతులు ప్రెస్ కాన్ఫరెన్స్ లో వెల్లడించారు.ఆపరేషన్ సిం ధూర్ లో భాగంగా పా కిస్థాన్‌కు చెందిన కొన్ని అత్యా ధునిక విమానాలను కూల్చి వేసినట్లు ఎయిర్ మార్షల్ ఏకే భారతీ కీలక విషయాలు వెల్లడించారు. రాఫేల్ సహా.. అత్యాధునిక భారత యుద్ధ విమానాలను పాకిస్థాన్ పడగొట్టినట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండిం చారు. భారత పైలట్లందరూ సురక్షితంగా తిరిగి వచ్చారని.. ఎలాంటి నష్టం జరగలేదని పేర్కొన్నారు. భారత స్థావరాలపై దాడి చేసేందుకు వారు చేసిన ప్రయత్నాలను ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ పకడ్బందీగా అడ్డుకుందని తెలిపారు.ఇక మే 7-10 మధ్య జరిగిన భారత్- పాకిస్థాన్ పరస్పర దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు మరణించారని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు. అలాగే ఆపరేషన్ సిందూర్ లో భాగంగా ఇండియన్ ఆర్మీకి చెందిన ఐదుగురు సైనికులు వీర మరణం పొందారని.. వారి త్యాగం మరిచిపోలేమని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ కొనియాడారు. అమర జవాన్ల త్యాగాలను దేశం ఎన్నటికీ మరచిపోదని అన్నారు.మరోవైపు అమెరికా పదేపదే భారత్, పాకిస్థాన్ వివాదాల్లో తల దూరుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాను జరిపిన చర్చల ఫలితంగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని తెలిపారు. ట్రంప్ అలా పోస్టు పెట్టిన కొద్దిసేపటికే పాకిస్థాన్ డ్రోన్లతో కాశ్మీర్ పై దాడికి పాల్పడింది. అయితే తాజాగా మారోసారి అమెరికా ముందుకొచ్చింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. ఈ మేరకు ప్రధాని మోదీతో మాట్లాడారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ.. తమ వైఖరిని కుండబద్దలు కొట్టారు. పాకిస్థాన్ దాడి చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. అయితే పాక్ ఎలాంటి దాడులు చేయకుంటే తాము కూడా సంయమనంతో ఉంటామని అన్నారు.మరోవైపు ఇవాళ ఇరు దేశాల సైనికాధికారుల మధ్య కీలక చర్చలు జరగనున్నాయి. ఇరు దేశాల సైనిక ఆపరేషన్ల డీజీల స్థాయిలో చర్చలు జరగనున్నాయి.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. వారికి ఆస్తి పన్ను రద్దు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. గ్రామ పంచాయతీ పరిధిలో భారత రక్షణ దళాలకు చెందిన సిబ్బంది నివాస గృహాలకు ఆస్తి పన్ను మినహాయింపు కల్పించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. సైనికుల వీరోచిత సేవలను గౌరవిస్తూ, వారి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నారు.ఇప్పటి వరకు, సరిహద్దుల్లో సేవలు అందిస్తున్న లేదా రిటైర్డ్ సైనికులకు మాత్రమే ఈ పన్ను మినహాయింపు వర్తించేది. అయితే, డిప్యూటీ సీఎం తీసుకున్న తాజా నిర్ణయంతో, సైనికులు ఎక్కడ సేవలందించినా, వారి జీవిత భాగస్వామి నివసించే లేదా కలిసికట్టుగా ఉంచుకున్న ఒక్క ఇల్లు ఈ మినహాయింపుకు అర్హత పొందుతుంది. అంటే, సైనికుడి సేవలు ప్రపంచంలోని ఏ ప్రాంతంలో ఉన్నా, ఆయన కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే, ఆ గృహానికి పన్ను మినహాయింపు లభిస్తుంది.సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ సిఫార్సు మేరకు, ఈ నిర్ణయం తీసుకున్నట్టు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. "సైనిక కుటుంబాలకు మేము అండగా నిలవాలి. వారు దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్నారు. కనీసం వారి గృహాలకు ఆస్తి పన్ను మినహాయింపుతో వారిపై ఆర్థిక భారం తగ్గిద్దాం" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లోని సైనిక కుటుంబాలకు పెద్ద ఉపశమనం కలిగించనుంది. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు, సైనికుల వీరోచిత సేవలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవ సూచిక. ఈ చర్య ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సైనికుల పట్ల గౌరవ భావాన్ని మరింత బలపరిచింది. ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు సైనిక కుటుంబాల పట్ల గౌరవం ఎలా చూపాలో ఒక మంచి ఉదాహరణగా నిలిచింది.

## మందుబాబులకు కొత్త పరీక్ష – ఇక మద్యం కొంటే, తప్పనిసరిగా..!

అమరావతి : ఏపీలో మద్యం అమ్మకాల పైన ఎక్సైజ్ శాఖ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. మద్యం అమ్మకాల పెంపు .. రెవిన్యూ కోసం కొత్త ప్రణాళికలు అమలు చేస్తోంది. ఇప్పటికే రూ 99 కే క్వార్టర్ మద్యం కోసం భారీ డిమాండ్ కనిపిస్తోంది. త్వరలో బార్ల పాలసీ పైన తుది నిర్ణయం తీసుకోనుంది. ఇదే సమయంలో మద్యం అమ్మకాల విషయంలో మరో కొత్త ప్రతిపాదనతో సిద్దమైంది. ఇక నుంచి మద్యం కొనుగోలు సమయంలో ప్రతీ మందుబాబు నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. ఇందు కోసం కొత్త విధానాలను అందుబాటులోకి తెస్తోంది.



**ప్రభుత్వ సర్వే** : ఏపీ ప్రభుత్వం మద్యం అమ్మకాల పైన సర్వే నిర్వహిస్తోంది. మద్యం అమ్మకాలతో పాటుగా నాణ్యత పైన మందుబాబుల నుంచి వారి అభిప్రాయాలను స్వీకరిస్తోంది. ఇందు కోసం నేరుగా బార్లు, మద్యం షాపుల వద్ద అభిప్రాయాలు వెల్లడించే క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటుచేసింది. ప్రతి బార్, షాపులో కౌంటర్, తాగే ప్రదేశం, బయట గోడలపైనా 4 నుంచి 5 చోట్ల క్యూఆర్ కోడ్‌లను ఎక్సైజ్ సిబ్బంది అతికించారు. వినియోగదారులు ఎప్పుడైనా ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అందులో ప్రశ్నావళికి సమాధానాలు ఇవ్వడం ద్వారా అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మందు బాబుల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ కు అనుగుణంగా మార్పులు చేర్పులు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది.

**ప్రశ్నలు – ఆప్షన్లు** : కాగా, ఈ సర్వేలో వైన్స్ దుకాణాలకు 5, బార్లకు 3 ప్రశ్నలు పేర్కొంటారు. వాటి కింద అవును, కాదు అనే ఆప్షన్లు ఉంటాయి. వాటిని ఎంపిక చేసిన తర్వాత పేరు, మొబైల్ నంబరు, నియోజక వర్గం, జెండర్, పుట్టిన తేదీ సమర్పించి అభిప్రాయాలను సబ్మిట్ చేయాలి. ఈ సర్వేలో వచ్చే అభిప్రాయాల ఆధారంగా ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టనుంది. అయితే, క్యూఆర్ కోడ్ సర్వేలో వివరాలు అడగటం సరికాదనే వాదన వినిపిస్తోంది. వినియోగదారుల వ్యక్తిగత వివరాల్లో ఫోన్ నంబరు తప్పనిసరిగా సమర్పించాలి. మద్యం విషయంలో చేసే సర్వేలో నియోజకవర్గంతో సహా వ్యక్తిగత విషయాలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో తమకు ఏవైనా ఇబ్బందులు ఎదురవుతాయేమోనని వినియోగదారులు భావిస్తున్నారు. దానివల్ల ఎక్కువ మంది సర్వేలో పాల్గొనకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**అనుమానాలు** : ఈ సర్వేలో ప్రభుత్వం పలు ప్రశ్నల కు సమాధానం రాబట్టే ప్రయత్నం చేస్తోంది. ఎమ్మార్పీ ధరలకు విక్రయాలు.. నాణ్యత.. దుకాణ సిబ్బంది ప్రవర్తన వంటి వాటి పైన ప్రధానంగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. కాగా, మద్యంపై చేపడుతున్న సర్వే విషయంలో వినియోగదారుల నుంచి కొత్త ప్రశ్నలు వస్తున్నాయి. సాధారణంగా అంతా బాగుంటే వినియోగ దారులు సర్వేలో పాల్గొనరు. ధరలు, నాణ్యత, బ్రాండ్ల లభ్యత వంటి వాటి పైన తాము ఫిర్యాదు చేయటం పైన సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. తామిచ్చే ఫీడ్ బ్యాక్ కీలకమని ప్రభుత్వం భావిస్తే.. తమ ఫిర్యాదుల పైన తీసుకుంటున్న చర్యల గురించి తమకు సమాధానం పంపాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో, ఇప్పుడు మద్యం దుకాణాల దగ్గర కొత్త హంగామా కనిపిస్తోంది.

# Amidst ceasefire violations, Trump shares shocking message



As we had reported already yesterday, Pakistan and India had formally entered a ceasefire agreement under the scrutiny of United States. However, this agreement was blatantly violated by Pakistani troopers with the army movement last night.While there's a lot of commotion going around this matter, here's a new statement from Donald Trump which is becoming a topic of discussion in itself.I am very proud of the strong and unwaveringly powerful leadership of India and Pakistan for having the strength, wisdom, and fortitude to fully know and understand that it was time to stop the current aggression that could have lead to to the death and destruction of so many, and so much. Millions of good and innocent people could have died!Your legacy is greatly enhanced by your brave actions. I am proud that the USA was able to help you arrive at this historic and heroic decision. While not even discussed, I am going to increase trade, substantially, with both of these great Nations.Additionally, I will work with you both to see if, after a "thousand years," a solution can be arrived at concerning Kashmir. God Bless the leadership of India and Pakistan on a job well done, Trump stated.The shocking thing here is that USA has made this statement at a time when they're already under the pump for violating the agreement and still Trump had the audacity to tweet this out.

# What's Happening At Border?



The conflict between India and Pakistan is taking new twists and turns every single day, and we are observing a diverse range of events almost on a daily basis. With the military operations, starting in a full blown manner, where are observing more and more peculiar developments.In this context, here is a look at the latest series of events pertaining to the situation at the border and bilateral movement between India and Pakistan.The turning point was air strikes by India on 9th May and the morning of 10th May, it was a 'hell fire' by India. US Secretary of State Marco Rubio, after talking to Pakistan Chief of Army Staff, Asim Munir, called EAM Dr S Jaishankar and informed that Pakistan is ready to talk.India made it clear that talks should be between DGMOs and no one else. Pakistan DGMO requested for the time with the Indian counterpart at 1 pm on 10th May.It is to be noted that India informed Pakistan's DGMO on 7th May that it had conducted strikes on terror infrastructure in Pakistan, but he did not respond. He asked for time after India conducted strikes on air bases.For now, the situation is under control and Asees, where agreement could be reached just on time, but a lot will depend on how Pakistan uphold the agreement.

# Beware Hyderabadis! Don't Do This At Any Cost!



It is already known that India and Pakistan have been observing what appears to be our next, extremely volatile and complex situation due to the intense exchange of fire. The representatives of India and Pakistan have communicated that they are looking to enforce ceasefire agreement very soon, things are still looking very volatile.In this context, the Commissioner of police of Hyderabad has issued a strict regulation to the natives and this is regarding the prevailing situation, as expected.In view of the ongoing high alert across India and intensified security arrangements in Hyderabad and Secunderabad, the city police have issued a ban on bursting firecrackers or fireworks in public spaces, particularly near military cantonment areas.The order, issued by Hyderabad City Police Commissioner C.V. Anand, IPS, under Section 67(c) of the Hyderabad City Police Act, cites public safety and security concerns as the reason for the ban.The Commissioner warned that sudden loud noises from firecrackers may be misinterpreted as explosions or terror-related activities, causing public panic and complicating emergency responses. "Such actions could disrupt public order and place unnecessary strain on security forces," the notification said.The directive, which is in immediate effect until further orders, applies to all public places, gatherings, and events. Citizens have been urged to cooperate in maintaining calm and security during this sensitive time.

# Fight Back At Pakistan With Full Force: Modi Orders?



The Prime Minister of India Narendra Modi has taken a very strong stand against the escalation activities that are being done by the Pakistani military. This is a largely due to the retaliatory measures taken by the Indian Army to arrange the Pahalgam terror attack that happened earlier.While the situation is continuing to be volatile and complex, the Prime Minister held a meeting with the chief of the armed forces. He was very decisive and persuasive with his statements during this interaction with the army heads, and here is what he had to say about the same.Prime Minister Modi communicated that Pakistan has completely been bombarded by the Indian army. He further noted that Pakistan is completely defeated in this war, which has been necessitated by their illegal activities and terrorism movements.The Prime Minister further added that armed forces need to be prepared to take any sort of retaliation action against Pakistan if deemed necessary. It has been communicated that even a single bullet from Pakistan must be answered with adequate missile, firing and consequent military grade action.With the Prime Minister himself, taking such a strong stand against the persuasive and provocative behaviour of Pakistan. It can be understood that the prevailing situation is going to be that much more abrasive.Modi further added that Pakistan is left with no other option, but to release the portion of pakka Jammu and Kashmir that they had illegally occupied and also stay away from India with regard to their terrorist activities. He noted that every single action of Pakistan henceforth will be dealt with adequate fight back by the Indian armed forces.

# Indian Navy In Action Now!



The Indian Armed Forces have launched a rounded attack on Pakistan and the reprimanding has mostly been through aerial strikes. But now, the Indian army has communicated that they've taken pretty substantial formations in view of the prevailing conditions.In the aftermath of the cowardly attacks on innocent Indian tourists at Pahalgam by Pakistani sponsored terrorists on 22Apr 25, the Indian Navy's Carrier Battle Group, surface forces, submarines and aviation assets were immediately deployed at sea with full combat readiness, in concert with the joint operational plan of the Indian Defence Forces.Within 96 hrs of the terrorist attack, the Indian Navy tested and refined tactics & procedures at sea during multiple weapon Firings in the Arabian Sea, revalidating the crew, armament, equipment & platform readiness to deliver various ordnance on selected targets precisely.The Indian Navy remained forward deployed in the Northern Arabian Sea in a dissuasive and deterrent posture, with full readiness and capacity to strike select targets at sea, and on land, compelling Pakistani Naval and air units to be in a defensive posture, inside harbours or very close to their coast.As part of the escalation control mechanism, the application of force by the Navy was planned in a synchronised manner in concert with the Indian Army and the Indian Air Force.

# Radioactivity spotted in Pakistan!



It is already known that both India and Pakistan have nuclear warhead and are capable of mass destruction. This is the reason why there is the need to find common ground between the two countries whenever possible.However, the latest developments are suggesting that there has been substantial radio activity that has been identified in Pakistan and this social media report is not going viral.According to the reports, aUS Depart ment of Energy plane, known for tracking radioactivity, was spotted in Pakistan just hours after India's strike.This happened shortly after India targeted Noor Khan Airbase hard, a strategic site for Pakistan's military and close to its nuclear command headqua rters.This strike touches a nerve for Pakistan, which has long feared a scenario where its nuclear command could be decapitated. The aircraft belongs to the US Department of Energy's Aerial Measuring System, a unit specifically designed to detect radiation levels from nuclear fallout, leaks, or accidents.The timing of this plane's appearance, just hours after India's strike, strongly suggests that the US may be quietly monitoring the situation for signs of a potential nuclear cris is.There is no official statement or confirmed evidence of radiation detected so far. But the plane's purpose and location seem to indicate a likely post-strike radiation check. More details are expected to emerge in the due course but this very report is now going viral.

## 100 Pakistani Terrorists Killed In Operation Sindoor



The government of India has initiated substantial army movement and action against Pakistan as a part of the ongoing Operation Sindoor. The army has made it very clear that there will be strong retaliator measures against every single malpractice of Pakistan.In this context, the latest communication from the Indian Army representatives is that it has been officially confirmed that over hundred Pakistani terrorists have been killed in the anti-terrorism operations.The activities that have been going on for the last 3-4 days are no less than a war. Under normal circumstances, the air forces of each other's countries do not fly in the air and attack each other. Under normal circumstances, infiltration across the Line of Control is done by terrorists. We have information that the Pakistani army may also be involved in infiltration across the Line of Control, which is trying to harm our posts, the statement from Lieutenant General Rajiv Ghai read.There are also reports about the telephonic conversation between Prime Minister Modi and United States, vice president JD Vance.Reportedly, when US Vice President JD Vance called up PM Modi, there was no mention of the word nuclear with regard to Pakistan. The message they had was that Pakistan wanted an offer which was acceptable to them. PM Modi heard out the US pitch but did not answer specifically. The message given by the Prime Minister to Vice President JD Vance was that if Pakistan does any action, there will be a response, and I don't need to give an offer of an off-ramp

# AP Govt Announces Huge Bonus For Soldiers!

The government of Andhra Pradesh has taken a huge decision with regard to the implementation of enhancement mechanising for the soldiers community in the state. The same has been communicated by deputy chief minister, Pawan Kalyan, as he announced a huge flagship program that the government had designed for the soldiers.As a mark of deep respect and gratitude to our brave soldiers, the Andhra Pradesh NDA government Under the leadership of Chandra babu, PanchayatRaj Department has taken a significant decision, to grant property tax exemption to houses belonging to personnel of the Indian Defence Forces within Gram Panchayat limits.This decision honours the unwavering courage of our defence forces Army, Navy, and Air Force, Param ilitary, CRPF personnel who dedicate their lives for the security of our nation. Until now, this exemption was available only to retired army personnel or those serving on the borders. Today, we have decided to go a step further. From now on, all active personnel of the Indian Defence Forces, regardless of where they are posted, will be eligible for this benefit. The exemption will apply to one house in which they or their spouse reside or jointly own.This decision has been taken based on the recommendation of the Director of Sainik Welfare, and stands as a token of Andhra Pradesh's gratitude to our uniformed heroes.This is going to largely benefit the soldiers who fight relentlessly for the country in the border and put their lives on the line, almost every day.




# Trump Announces Pharma Cut Down, What's Up?



The ongoing tenure of Donald Trump has the President of United States is filled with peculiar new development, almost on a daily basis. He has done something on this note again now, as he has announced a significant cut down in the pricing model of pharmaceuticals in the country.Trump has communicated that he is immediately bringing a new executive order that would largely restrain the prices of pharmaceutical and prescription drugs in the United States.For many years the World has wondered why Prescription Drugs and Pharmaceuticals in the United States States of America were SO MUCH HIGHER IN PRICE THAN THEY WERE IN ANY OTHER NATION, SOMETIMES BEING FIVE TO TEN TIMES MORE EXPENSIVE THAN THE SA ME DRUG, MANUFACTURED IN THE EXACT SAME LABORATORY OR PLANT, BY THE SAME COMPANY???It was always difficult to explain and very embarrassing because, in fact, there was no correct or rightful answer. The Pharm aceutical/Drug Companies would say, for years, that it was Research and Development Costs, and that all of these costs were, and would be, for no reason whatsoever, borne by the

**"suckers" of America, ALONE.**

Campaign Contributions can do wonders, but not with me, and not with the Republican Party. We are going to do the right thing, something that the Democrats have fought for many years. Therefore, I am pleased to announce that Tomorrow morning, in the White House, at 9:00 A.M., I will be signing one of the most consequential Executive Orders in our Country's history. Prescription Drug and Pharm aceutical prices will be REDUCED, almost immediately, by 30% to 80%. They will rise throughout the World in order to equalize and, for the first time in many years, bring FAIRNESS TO AMERICA!Trump stated he will be instituting a MOST FAVORED NATION'S POLICY whereby the United States will pay the same price as the Nation that pays the lowest price anywhere in the World.Our Country will finally be treated fairly, and our citizens Healthcare Costs will be reduced by numbers never even thought of before. Additionally, on top of everything else, the United States will save TRILLIONS OF DOLLARS. Thank you for your attention to this matter. MAKE AMERICA GREAT AGAIN, the communication read.This executive order from Trump is expected to bring down the prices of pharmaceuticals and prescription drugs in the United States, almost on an immediate basis.

# Virat Kohli Retires From Test Cricket!



In what could be considered a breaking development that is going to have a significant impact on the future of Indian cricket, Virat Kohli has retired from the test format of the game.A few minutes back, Virat Kohli tweeted about his retirement from the test format as he called it quits on what had been a remarkable career to say the least. Kohli communicated that he is no longer going to be a part of the test squad in the future.It's been 14 years since I first wore the baggy blue in Test cricket. Honestly, I never imagined the journey this format would take me on. It's tested me, shaped me, and taught me lessons I'll carry for life, Kohli tweeted. Kohli further added "There's something deeply personal about playing in whites. The quiet grind, the long days, the small moments that no one sees but that stay with you forever. As I step away from this format, it's not easy but it feels right.I've given it everything I had, and it's given me back so much more than I could've hoped for. I'm walking away with a heart full of gratitude for the game, for the people I shared the field with, and for every single person who made me feel seen along the way. I'll always look back at my Test career with a smile," the statement from the seasoned legend of the sport read. Kohli had scored 9230 runs in test format which is one of the highest ever tallies for any cricketer in global cricket. He is also one of the greatest batsmen to have ever played for the country till now.










# అశ్విన్, రోహిత్, కోహ్లీ.. అతడి ఒత్తిడి వల్లే!




భారత టెస్ట్ క్రికెట్‌లోని ముగ్గురు దిగ్గజాలు భారత కోచ్ గంభీర్ వల్లే వరుసగా రిటైర్మెంట్ ప్రకటించారని ప్రచారం జరుగుతోంది. అశ్విన్, రోహిత్ తర్వాత విరాట్ కోహ్లీ కూడా గంభీర్ వల్లే రిటైర్ అయ్యాడని వార్తలు వస్తున్నాయి. ఆస్ట్రేలియన్ టెస్ట్ సిరీస్ సమయంలో ఏమి జరిగిందో బయటి ప్రపంచానికి తెలియదు. కానీ ఆ ఒకే ఒక్క టెస్ట్ సిరీస్ సమయంలో ముగ్గురు భారత టెస్ట్ దిగ్గజాలైన అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ కోసం ఒత్తిడి తెచ్చారని వార్తలు వస్తున్నాయి.గతేడాది న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో దారుణమైన ఓటమిని చవిచూసిన తర్వాత భారత టెస్ట్ జట్టు ఆస్ట్రేలియాతో తలపడింది. ఆ సిరీస్‌లో అశ్విన్, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లపై బాగా రాణించి రన్స్ సాధించాలనే ఒత్తిడి ఉండేది. రవిచంద్రన్ అశ్విన్‌కు మ్యాచ్‌లలో అవకాశం ఇవ్వరని ముందే తెలియజేసి ఉండాలి. ఎందుకంటే అశ్విన్ రెండో మ్యాచ్ సమయంలో రిటైర్ అవుతున్నట్లు టీమిండియా యాజమాన్యానికి తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న తర్వాత అశ్విన్‌కు మూడో టెస్ట్ మ్యాచ్‌లో అవకాశం లభించింది. ఆ మ్యాచ్‌లో అశ్విన్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అనంతరం నాలుగో మ్యాచ్‌లో అవకాశం ఇవ్వరని తెలిసి అశ్విన్ వెంటనే తన రిటైర్మెంట్ ప్రకటించి దేశానికి తిరిగి వచ్చాడు. టెస్ట్ సిరీస్ మధ్యలో అశ్విన్ రిటైర్మెంట్‌కు గల కారణాన్ని చాలా మంది ప్రశ్నించారు. దానికి రవిచంద్రన్ అశ్విన్ ఇంకా స్పష్టమైన సమాధానం ఇవ్వలేతదు. జట్టు మేనేజ్‌మెంట్‌లో అశ్విన్ పై ఒత్తిడి తెచ్చారా లేదా ఏదైనా అగౌరవ సంఘటనలు జరిగాయా అనే దానిపై అప్పట్లో సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తర్వాత అందరూ ఆ సంఘటన గురించి మర్చిపోయారు.అనంతరం భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఆ తర్వాత ఐపీఎల్ సిరీస్ నిర్వహించారు. భారత టెస్ట్ జట్టు తదుపరి ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో పాల్గొనాల్సి ఉంది. ఆ టెస్ట్ సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారని భావించినప్పటికీ.. రోహిత్ శర్మ కొన్ని రోజుల క్రితం టెస్ట్ మ్యాచ్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. కొన్ని రోజుల క్రితం వరకు రోహిత్ శర్మ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఆడతానని ఇంటర్వ్యూలలో చెబుతుండటం గమనార్హం. టెస్ట్ మ్యాచ్‌లు ఆడాలని ఆసక్తిగా ఉన్న ఎవరైనా అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటిస్తే ఈ నేపథ్యంలో ఏం జరిగి ఉండవచ్చు అనే ప్రశ్న తలెత్తుతుంది.అదే ఆస్ట్రేలియన్ టెస్ట్ సిరీస్‌లో ఐదో టెస్ట్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఆడలేదు. ఆ సిరీస్‌లో, అంతకు ముందు జరిగిన సిరీస్‌లో రోహిత్ శర్మ బాగా స్కోరు చేయడంలో విఫలమైన తర్వాత అభిమానులు కూడా రిటైర్ కావాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితిలోనే రోహిత్ శర్మను ఐదో టెస్ట్ మ్యాచ్‌లో మాత్రమే జట్టు నుంచి తొలగించారు. రోహిత్ శర్మ ఆ సమయంలోనే తన రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ఊహించినప్పటికీ.. ఆ తర్వాత తాను మళ్లీ ఆడతానని స్పష్టంగా వివరించాడు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్ మధ్య విభేదాలు తలెత్తాయని వార్తలు వచ్చాయి. కానీ ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ సిరీస్‌లో ఇద్దరూ కలిసి పని చేసి భారత జట్టు ట్రోఫీని గెలుచుకోవడంలో సహాయపడ్డారు. కాబట్టి అంతా బాగానే ఉంది. తదుపరి ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కెప్టెన్‌గా ఉంటారని భావించిన రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాడు.అనంతరం విరాట్ కోహ్లీ మాత్రమే మిగిలి ఉన్నాడు. విరాట్ కోహ్లీ వయస్సు కేవలం 36 ఏళ్ల కాబట్టి మరో రెండేళ్ల పాటు భారత టెస్టు జట్టులో ఉంటాడని అభిమానులు ఆశించారు. కానీ అనంతరం కోహ్లీ ఇప్పుడు రిటైర్మెంట్ విషయాన్ని బీసీసీఐకి తెలియజేశాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్ సందర్భంగా విరాట్ కోహ్లీ తన సహచరులకు పదే పదే ఇకపై టెస్ట్ మ్యాచ్‌లు ఆడనని చెప్పాడు. కానీ ఎవరూ దానిని సీరియస్‌గా తీసుకోలేదు. ఎందుకంటే విరాట్ కోహ్లీ బ్యాటింగ్ ఫామ్ బాగా లేకపోవడం వల్లే ఇలా మాట్లాడుతున్నారని ఇతర ఆటగాళ్లు భావించారు. కానీ ఆస్ట్రేలియన్ టెస్ట్ సిరీస్ సమయంలో విరాట్ కోహ్లీ ఏదో విధంగా ఒత్తిడికి గురయ్యాడు. అందుకే విరాట్ కోహ్లీ వెంటనే రిటైర్ అవ్వాలని నిర్ణయించుకున్నాడు. ఈ మూడు రిటైర్మెంట్ నిర్ణయాలను పోల్చి చూస్తే కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ముగ్గురికి మళ్లీ అవకాశం ఇవ్వనని చెప్పి ఉండవచ్చు. అందుకే ఈ ముగ్గురూ రిటైర్మెంట్ ప్రకటించారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు భారత జట్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను నియమించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. టెస్ట్ మ్యాచ్‌లలో 35 బ్యాటింగ్ సగటుతో పరుగులు చేస్తున్న శుభ్‌మన్ గిల్ కెప్టెన్ ఎలా కాగలడు? గిల్ బాగా స్కోరు చేయకపోతే అతడిని జట్టు నుంచి తొలగించాల్సి వస్తుందా? కొంతమంది అభిమానులు కూడా ఈ ప్రశ్నను లేవనెత్తారు. టెస్ట్ ఓపెనర్ రోహిత్ శర్మ రిటైర్ అయినప్పటి నుంచి అతడి స్థానంలో ఓపెనింగ్ కోసం కేఎల్ రాహుల్, సాయి సుదర్శన, అభిమన్యు ఈశ్వరన్ వంటి అనేక మంది ఆటగాళ్లు వేచి ఉన్నారు. కానీ విరాట్ కోహ్లీ స్థానంలో ఎవరు బ్యాటింగ్ చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. యువ ఆటగాళ్లకు మరిన్న అవకాశాలు ఇవ్వాలని భావించి గంభీర్ ఈ ముగ్గురు ఆటగాళ్లను తొలగించి ఉండవచ్చు. కానీ ముగ్గురిని ఒకేసారి జట్టు నుంచి బహిష్కరించడం సరైనదేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# టాలీవుడ్ సీనియర్ స్టార్స్.. ఇది పరిస్థితి!



టాలీవుడ్‌లో సీనియర్ స్టార్స్ చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున 2025లో భిన్నమైన వేగంతో దూసుకెళ్తున్నారు. చిరంజీవి, బాలకృష్ణలు వరుసగా కొత్త సినిమాలను సైన్ చేస్తూ వేగంగా ముందుకు సాగుతుండగా, వెంకటేష్, నాగార్జున మాత్రం తమ తదుపరి ప్రాజెక్ట్‌ల విషయంలో నిదానంగా ఆలోచిస్తున్నారు. ఎంతమంది పాన్ ఇండియా స్టార్స్ వచ్చినా కూడా ఒకప్పుడు టాలీవుడ్ ను శాసించిన ఈ నలుగురు స్టార్స్ టాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకున్నారని చెప్పవచ్చు. ఇప్పుడు వారి 2025 ప్లాన్స్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' సినిమాతో సమ్మర్ చివర్లో అభిమానులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. ఈ ఫాంటసీ డ్రామాను వశిష్ఠ డైరెక్ట్ చేస్తుండగా, త్రిష కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా ముగింపు దశలో ఉండగానే చిరంజీవి శ్రీకాంత్ ఓదెలా, అనిల్ రావిపూడిలతో కొత్త ప్రాజెక్ట్‌లకు సైన్ చేశాడు. ఈ వేగం చూస్తుంటే చిరంజీవి తన స్టార్‌డమ్‌ను మరోసారి నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నాడని అర్థమవుతోంది.నందమూరి బాలకృష్ణ కూడా వేగంగా ముందుకు సాగుతున్నాడు. సంక్రాంతికి విడుదలైన 'డాకు మహారాజ్' బాక్సాఫీస్ వద్ద సెమీ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు సెప్టెంబర్ 25న 'అఖండ 2' సినిమాను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఈ సీక్వెల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అయితే విక్టరీ వెంకటేష్, నాగార్జున మాత్రం తమ తదుపరి చిత్రాల విషయంలో నిదానంగా వ్యవహరిస్తున్నారు. వెంకటేష్ సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఫస్ట్ టైమ్ 300 కోట్ల మార్క్ ను టచ్ చేసి భారీ విజయం సాధించాడు. అయితే, తన తదుపరి సినిమాను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. నాగార్జున 'కూలీ', 'కుబేర' సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తున్నాడు, కానీ ఈ రెండు చిత్రాల్లో అతను హీరో కాదు.ఈ సినిమాలు 2025లో విడుదల కానున్నాయి, కానీ నాగార్జున కొత్త హీరో రోల్ కోసం నిదానంగా నిర్ణయం తీసుకుంటున్నాడు. ఓ తమిళ దర్శకుడు లైన్ లో ఉన్నప్పటికీ ఇంకా గ్రీన్ సిగ్నల్ దొరకలేదు. ఈ నలుగురు సీనియర్ స్టార్స్ విభిన్న వేగంతో 2025లో తమ సినిమాలను అభిమానుల ముందుకు తీసుకొస్తున్నారు. చిరంజీవి, బాలకృష్ణలు వేగంగా ముందుకు సాగుతూ కొత్త ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండగా, వెంకటేష్, నాగార్జున మాత్రం తమ తదుపరి సినిమాల విషయంలో జాగ్రత్తగా ఆలోచిస్తున్నారు. ఇక ఈ సీనియర్ స్టార్స్ 2025లో ఎలాంటి సందడి చేస్తారో చూడాలి.

# కథ సిద్ధమే.. లెజెండ్స్‌తో లోకేష్ మల్టీస్టారర్!

కోలీవుడ్‌లో స్టార్ డైరెక్టర్‌గా లోకేష్ కనగరాజ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 'మానగరం', 'కైతి', 'మాస్టర్', 'విక్రమ్', 'లియో' లాంటి బ్లాక్‌బస్టర్‌లతో తన సత్తా చాటిన ఈ యంగ్ డైరెక్టర్, లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ ని సృష్టించి సౌత్ సినిమా రేంజ్‌ను పెంచాడు. కమల్‌హాసన్, విజయ్, రజనీకాంత్ లాంటి సూపర్ స్టార్స్‌తో పనిచేసిన లోకేష్, ప్రతి సినిమాతో అభిమానుల అంచనాలను మించి ఆకట్టుకుంటున్నాడు. ఇప్పుడు అతని డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి చర్చ జరుగుతోంది.లోకేష్ ప్రస్తుతం రజనీకాంత్‌తో 'కూలీ' సినిమాను తెరకెక్కిస్తున్నాడు. సన్ పిక్చర్స్



నిర్మాణంలో రూపొందుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ ఆగస్టు 14, 2025న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సినిమాలో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, ఉపేంద్ర, శ్రుతి హాసన్, సత్యరాజ్ లాంటి స్టార్స్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిరుద్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం రజనీకాంత్ కెరీర్‌లో 171వ సినిమాగా నిలుస్తుంది. ఈ సినిమా షూటింగ్ ముగిసిన నేపథ్యంలో, లోకేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌లపై దృష్టి సారించాడు.లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా 'కైతి 2', 'విక్రమ్ 2', 'రోలెక్స్' సినిమాలను రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నాడు. 'విక్రమ్' సినిమాతో కమల్‌హాసన్, సూర్య, కార్తీ లాంటి స్టార్స్‌తో సందడి చేసిన లోకేష్, రాజఖని మరింత విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నాడు. 'లియో' సినిమాతో విజయ్‌తో మరోసారి వర్క్ చేసిన అతను, ఈ సినిమాలతో తన యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లనున్నాడు. అభిమానులు ఈ LCU సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.తాజాగా లోకేష్ కనగరాజ్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ, రజనీకాంత్, కమల్‌హాసన్‌లతో ఓ మల్టీస్టారర్ సినిమా చేయాలనుకున్నట్లు వెల్లడించాడు. ఈ సినిమా కథ ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్స్ చుట్టూ తిరుగుతుందని, ఈ కాన్సెప్ట్ ఇప్పటికీ బలంగా ఉందని చెప్పాడు. అయితే, ఈ సినిమా దాదాపు ఫైనల్ అయినప్పటికీ, ఇప్పుడు వీరి స్టార్‌డమ్, మార్కెట్ విలువలు భారీగా పెరిగిపోవడంతో ఈ ప్రాజెక్ట్‌ను సాధ్యం చేయడం కష్టంగా మారిందని లోకేష్ వెల్లడించాడు.లోకేష్ కనగరాజ్ ఈ కాంబినేషన్‌ను హ్యాండిల్ చేయడానికి సరైన డైరెక్టర్‌గా అందరూ భావిస్తున్నారు. విజయ్, కమల్‌హాసన్, రజనీకాంత్ లాంటి స్టార్స్‌తో పనిచేసిన అనుభవం, ఇంటెన్స్ యాక్షన్ డ్రామాలను తెరకెక్కించడంలో అతని నైపుణ్యం ఈ సినిమాకు అదనపు బలంగా నిలుస్తాయి. రజనీ, కమల్ లాంటి లెజెండ్స్‌ను ఒకే తెరపై చూపించడం అభిమానులకు ఓ విజువల్ ట్రీట్ అవుతుందని అందరూ ఆశిస్తున్నారు.గత 35 ఏళుగా రజనీకాంత్, కమల్‌హాసన్ కాంబినేషన్‌లో సినిమా కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. వీరిద్దరూ చివరిసారిగా 1985లో హిందీ చిత్రం 'గిరఫ్తార్'లో కలిసి నటించారు. ఈ డ్రీమ్ ప్రాజెక్ట్ సాకారమైతే, ఇది దక్షిణాది సినిమా చరిత్రలో ఓ రికార్డ్ గా నిలుస్తుంది. ఇక ఈ సినిమా ఎప్పుడు ఫైనల్ అవుతుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# పూజా బేబి తదుపరి కర్తవ్యం..?

కెరీర్ లో ఒక రేంజ్ స్టార్ ఫాం కొనసాగించి అతి కొద్దికాలంలోనే ఆ గ్రాఫ్ పడిపోతే ఆ హీరోయిన్ పరిస్థితిని ఊహిస్తేనే అదోలా ఉంటుంది. ఐతే ఎంట్రీ ఇచ్చేప్పుడు స్టార్ అవుతామని ఊహించరు కానీ ఆడియన్స్ లో ఒక గుర్తింపు వచ్చాక అది క్రమ క్రమంగా తగ్గుతూ వస్తే మాత్రం కొంత ఇబ్బంది తప్పదు. ఈ టైం లో అసలు కెరీర్ ఎటు వెళ్తుంది అనే డైలమా స్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం చూస్తుంటే బుట్ట బొమ్మ పూజా హెగ్దే ఈ సిచ్యువేషన్ లోనే ఉన్నట్టు అనిపిస్తుంది. సౌత్ లో అదే మన టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా చేస్తూ వచ్చిన అమ్మడు పాన్ ఇండియా క్రేజ్ కూడా అందుకుంది.తెలుగుతో పాటు తమిళ్ లో కూడా అమ్మడు తన మార్క్ నటనతో సినిమాలు చేస్తూ వస్తుంది. తెలుగులో దాదాపు అందరు స్టార్స్ తో నటించిన పూజా హెగ్దే అలా టాప్ ప్లేస్ కొనసాగుతూనే సడెన్ గా డ్రాప్ అయిపోయింది. అసలు పూజా హెగ్దేకి టాలీవుడ్ ఆఫర్లు ఎందుకు రావట్లేదు అన్న దానికి క్లారిటీ లేదు. ప్రభాస్ తో రాధే శ్యాం సినిమా చేశాక ఆ సినిమా రిజల్ట్ తో మన మేకర్స్ ఆమెను సైడ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. అయినా సరే సూపర్ స్టార్ మహేష్ గుంటూరు కారం సినిమాలో అమ్మడు ఛాన్స్ కొట్టేసింది.ఐతే ఆ సినిమా షూటింగ్ కాస్త లేట్ అవ్వడం ఆ టైం లో తను వేరే సినిమాలకు కమిట్ అవ్వడంతో ఉన్న ఒక్క ఛాన్స్ కాస్త మిస్ అయ్యింది. గుంటూరు కారం నుంచి పూజా హెగ్దే స్కిప్ అవ్వడమే ఆలస్యం ఆమెకు ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా ఆఫర్ రాలేదు. ఐతే హిందీలో సల్మాన్, షాహిద్ లతో సినిమాలు చేసినా అవేవి వర్క్ అవుట్ కాలేదు. తమిళ్ లో కూడా అడపాదడపా అవకాశాలు అందుకుంటుంది పూజా హెగ్దే.ఈ మధ్యనే అమ్మడు సూర్య నటించిన రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో పూజా హెగ్దే డీ గ్లామర్ రోల్ పాత్ర పరంగా ఓకే అనిపించినా బుట్ట బొమ్మ ఫ్యాన్స్ మాత్రం డిజప్పాయింట్ అయ్యారు. ఓవరాల్ రిజల్ట్ కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. అందుకే పూజా హెగ్దే నెక్స్ట్ ఏం చేయాలనే కన్ ఫ్యూజన్ లో ఉంది. బాలీవుడ్ లో వరుణ్ ధావన్ తో ఒక సినిమా చేస్తున్న పూజా బేబ్ సూపర్ స్టార్ రజినీకాంత్ కూలీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేస్తుంది. అక్కడే దళపతి విజయ్ జన నాయగన్ లో కూడా పూజా హెగ్దే నటిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM